ఆకాశవాణి హైదరాబాద్ కేంద్ర

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 12.07.2026 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ఇండోనేషియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాలలో ఆరు రోజుల పర్యటనను ముగించుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తిరిగి న్యూఢిల్లీ చేరుకున్నారు.
2. ఒకే దేశం, ఒకే ఎన్నిక బిల్లును పరిశీలిస్తున్న సంయుక్త పార్లమెంటరీ కమిటీ గోవాలో తన రెండు రోజుల సంప్రదింపులను ముగించింది.
3. ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్, అమ్నెస్టీ స్కీమ్ 2026 ను ప్రవేశపెట్టింది.
4. వింబుల్డన్ టెన్నిస్‌లో ఈరోజు పురుషుల సింగిల్స్, మహిళల డబుల్స్ ఫైనల్స్ మ్యాచ్‌లు జరుగుతాయి.

------------------------------

**PM - RETURN**

ఇండోనేషియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాలలో ఆరు రోజుల పర్యటనను ముగించుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తిరిగి న్యూఢిల్లీ చేరుకున్నారు. మూడు దేశాల పర్యటనలో మొదటి భాగంగా, మోదీ ఈ నెల 6 నుండి 8 వరకు ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో ఆహ్వానం మేరకు ఆ దేశంలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధానమంత్రి, ఇండోనేషియా అధ్యక్షుడితో ద్వైపాక్షిక చర్చలు జరిపారు.

పర్యటన రెండవ భాగంలో మోదీ ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌కు వెళ్లారు. అక్కడ ఆస్ట్రేలియా ప్రధానమంత్రి ఆంథోనీ అల్బనీస్‌తో కలిసి మూడవ 'భారత-ఆస్ట్రేలియా వార్షిక శిఖరాగ్ర సదస్సు'లో పాల్గొన్నారు. ఈ పర్యటనలో భాగంగా మోదీ భారత-ఆస్ట్రేలియా సీఈఓల ఫోరమ్ లో కూడా పాల్గొన్నారు.

ఈ మూడు దేశాల పర్యటనలో చివరిగా న్యూజిలాండ్ ప్రధానమంత్రి క్రిస్టోఫర్ లక్సన్ ఆహ్వానం మేరకు ఈనెల 10 నుండి 11 వరకు ఆక్లాండ్‌లో పర్యటించారు. ఈ పర్యటన సందర్భంగా మోదీ న్యూజిలాండ్ ప్రధానమంత్రి క్రిస్టోఫర్ లక్సన్‌తో చర్చలు జరిపారు. ఆక్లాండ్‌లో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ మోదీ.... భారత్, న్యూజిలాండ్ల భవిష్యత్తు ఒకదానితో ఒకటి ముడిపడి ఉందని, ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం అభివృద్ధి చెందిన దేశంగా మారే దిశగా భారతదేశ ప్రయాణాన్ని వేగవంతం చేస్తుందని పేర్కొన్నారు.

**S/B- PM MODI ON RELATION**

**NSD**

-----------------------------

**JPC - ONOE**

ఒకే దేశం, ఒకే ఎన్నిక బిల్లును పరిశీలిస్తున్న జాయింట్ పార్లమెంటరీ కమిటీ గోవాలో తన రెండు రోజుల సంప్రదింపులను ముగించింది. ఈ పర్యటనలో భాగంగా కమిటీ రాష్ట్ర ప్రభుత్వం, రాజకీయ పార్టీలు, శాసనసభ్యులు, రాజ్యాంగ నిపుణులు, ప్రభుత్వ రంగ సంస్థలు, పౌర సమాజ ప్రతినిధులు, మీడియాతో చర్చలు జరిపింది.

మొదటి రోజున కమిటీ ముఖ్యమంత్రి డాక్టర్ ప్రమోద్ సావంత్, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, రాజ్యాంగ నిపుణులు, రాష్ట్ర ఎన్నికల సంఘం, గోవా విశ్వవిద్యాలయ అధికారులతో సమావేశమైంది. నిన్న ముగింపు రోజున కమిటీ గోవా శాసన సభ స్పీకర్ డాక్టర్ గణేష్ గాంకర్, ప్రతిపక్ష నాయకుడు యూరి అలెమావో, వివిధ రాజకీయ పార్టీల శాసనసభ్యులతో చర్చలు జరిపింది.

పర్యటన సందర్భంగా కమిటీ చైర్మన్, పార్లమెంట్ సభ్యుడు పి. పి. చౌదరి మాట్లాడుతూ.. ఏకకాల ఎన్నికల వల్ల పాలన బలోపేతం అవుతుందని, వ్యయం తగ్గుతుందని, తరచుగా జరిగే ఎన్నికల వల్ల కలిగే అంతరాయాలు తగ్గుతాయని చెప్పారు. దేశవ్యాప్త సంప్రదింపుల్లో భాగంగా కమిటీ తదుపరి లక్నోలో పర్యటించనుంది.

**NSD**

-----------------------------

**AMIT SHAH - PLANTATION DRIVE**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు అహ్మదాబాద్‌లో 405 కోట్ల రూపాయల విలువైన అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కి చెందిన పలు ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారు. ఈ కార్యక్రమం సందర్భంగా, మంత్రి గాంధీనగర్ లోక్‌సభ నియోజకవర్గం కోసం ప్రతిష్టాత్మకమైన భారీ అటవీకరణ ప్రచారాన్ని కూడా ప్రారంభిస్తారు.వాతావరణ మార్పులను ఎదుర్కొనే ప్రచారంలో భాగంగా, ఈ ఏడాది నియోజకవర్గవ్యాప్తంగా కోటి 25 లక్షలకు పైగా మొక్కలను నాటుతున్నారు. ఈ డ్రైవ్ కింద, అటవీ శాఖ 'వన్ కవచ్' నమూనాను ఉపయోగించి అహ్మదాబాద్, గాంధీనగర్ జిల్లాల్లో దాదాపు 60 లక్షల స్థానిక జాతుల మొక్కలను నాటనుంది.

**NSD**

-----------------------------

**MEA-YEMEN**

యెమెన్‌కు ప్రయాణించే భారతీయ పౌరులపై కొన్ని షరతులను విధిస్తూ 2017లో జారీ చేసిన నోటిఫికేషన్‌ను విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఉపసంహరించుకుంది. యెమెన్‌లో అంతర్యుద్ధం, సాయుధ ఘర్షణల కారణంగా భద్రతా వాతావరణం క్షీణించడంతో, ఆ దేశానికి భారతీయ పౌరుల ప్రయాణాలను నియంత్రించడానికి ఈ నోటిఫికేషన్‌ను జారీ చేశారు. అయినప్పటికీ, అత్యవసరం కాని ప్రయాణాల కోసం యెమెన్‌కు వెళ్లవద్దని భారతీయ పౌరులందరికీ సూచించింది. ఒకవేళ ప్రయాణం తప్పనిసరి అయితే, స్థానిక భద్రతా పరిస్థితిని పూర్తిగా అంచనా వేసిన తర్వాతే వెళ్లాలని, తీవ్రమైన ఘర్షణలు జరుగుతున్న ప్రాంతాలకు ప్రయాణించడాన్ని ఖచ్చితంగా నివారించాలని మంత్రిత్వ శాఖ పేర్కొంది.

**NSD**

-----------------------------

**EPFO - AMNESTY SCHEME**

ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్, అమ్నెస్టీ స్కీమ్ 2026 ను ప్రవేశపెట్టింది. గుర్తింపు పొందిన మినహాయింపు ప్రావిడెంట్ ఫండ్ ట్రస్ట్ లను నడుపుతున్న సంస్థలు తమ స్థితిని క్రమబద్ధీకరించుకోవడానికి ఇది ఒకేసారి లభించే సువర్ణావకాశం. ఈ పథకం ఆరు నెలల పాటు అందుబాటులో ఉంటుందని కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇన్‌కమ్ టాక్స్ యాక్ట్ 1961 కింద గుర్తింపు పొంది, ప్రావిడెంట్ ఫండ్ ట్రస్ట్‌ను నిర్వహిస్తున్న సంస్థలకు ఈ పథకం వర్తిస్తుంది. అర్హత కలిగిన సంస్థలు సంబంధిత ప్రాంతీయ కార్యాలయానికి ఇమెయిల్ ద్వారా అధికారిక దరఖాస్తును సమర్పించాల్సి ఉంటుందని మంత్రిత్వ శాఖ పేర్కొంది.

**NSD**

----------------------------

**NT. SINGER S. JANAKI PASSED AWAY**

ప్రముఖ సినీ నేపథ్య గాయని ఎస్. జానకి కర్ణాటకలోని మైసూర్ లో నిన్న మరణించారు. ఆరు దశాబ్దాలకు పైగా సాగిన ఆమె సినీ ప్రస్థానంలో కన్నడ, తమిళం, తెలుగు, మలయాళం, హిందీతో సహా పలు భాషల్లో దాదాపు 48,000 పాటలు పాడారు. ఆమె ఎన్నో తరాల చలనచిత్ర తారలకు తన గొంతును అందించారు. ఇళయరాజా, ఎం. ఎస్. విశ్వనాథన్, కె. వి. మహదేవన్, ఎ. ఆర్. రెహమాన్ వంటి దిగ్గజ సంగీత దర్శకులతో కలిసి ఆమె పనిచేశారు.

**NSD**

----------------------------

**PM - S JANAKI**

ఎస్. జానకి మరణం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆమె మరణం సంగీత, సాంస్కృతిక ప్రపంచానికి తీరని లోటని అన్నారు. వివిధ భాషల్లో ఆమె పాడిన పాటలు మంచి ఆదరణ పొందాయని కొనియాడారు. ఈ శోకసమయంలో ఆమె కుటుంబ సభ్యులకు, అభిమానులకు, యావత్ సంగీత ప్రపంచానికి మోదీ తన సానుభూతిని తెలియజేశారు.

**NSD**

----------------------------

**DAY WIMBLEDON**

వింబుల్డన్ టెన్నిస్‌లో ఈరోజు పురుషుల సింగిల్స్, మహిళల డబుల్స్ ఫైనల్స్ మ్యాచ్‌లు జరుగుతాయి. పురుషుల సింగిల్స్ ఫైనల్లో ప్రపంచ నంబర్ వన్ ఆటగాడు జాన్నిక్ సిన్నర్, జర్మనీకి చెందిన అలెగ్జాండర్ జ్వెరెవ్‌తో తలపడుతారు. ఈ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం రాత్రి 8:30 గంటలకు ప్రారంభమవుతుంది. మహిళల డబుల్స్ ఫైనల్ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం సాయంత్రం 5:30 గంటలకు ప్రారంభమవుతుంది. నిన్న లండన్‌లోని సెంటర్ కోర్టులో జరిగిన మహిళల సింగిల్స్ ఫైనల్లో, 21 ఏళ్ల లిండా నోస్కోవా తోటి చెక్ రిపబ్లిక్ క్రీడాకారిణి కరోలినా ముచోవాను 6-2, 5-7, 6-3 తేడాతో ఓడించి తొలి గ్రాండ్‌స్లామ్ టైటిల్‌ను గెలుచుకుంది.

**NSD**

----------------------------

**IMD - WEATHER**

రానున్న నాలుగు రోజుల పాటు దేశంలోని ఉత్తర, తూర్పు ప్రాంతాలలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. ఈ రోజు అస్సాం, మేఘాలయ, పశ్చిమ బెంగాల్, సిక్కిం, బీహార్‌లలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఐఎండీ 'ఆరెంజ్ అలర్ట్' జారీ చేసింది. రాబోయే రెండు - మూడు రోజులలో అండమాన్ నికోబార్ దీవులు, మధ్యప్రదేశ్‌లలో ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు పడవచ్చని పేర్కొంది. అలాగే, ఈ రోజు కోస్తా ఆంధ్రాలో వడగాల్పులు వీచే అవకాశం ఉందని తెలిపింది. ఐఎండీ శాస్త్రవేత్త డాక్టర్ నరేష్ ఆకాశవాణితో మాట్లాడుతూ..

**BYTE- DR NARESH**

**NSD**

----------------------------

**SANJIO DP-I 12-07-2026**

**PM - RETURN**

Prime Minister Narendra Modi has returned to New Delhi after

concluding his six-day successful visit to Indonesia, Australia and New Zealand. In the first leg of his three-nation tour, Mr Modi visited Indonesia from 6th to 8th of this month at the invitation of President Prabowo Subianto. During the visit, the Prime Minister held bilateral discussions with the Indonesian President and reviewed the progress made in the partnership.

In the second leg of his tour, Prime Minister Modi travelled to Melbourne, Australia. Mr Modi participated in the third India-Australia Annual Summit with Australian Prime Minister Anthony Albanese. During his visit, Prime Minister Modi also participated in the India-Australia CEOs Forum, where he addressed a gathering of top business leaders from both countries.

On the third and last leg of his three-nation visit, the Prime Minister visited Auckland from 10th to 11th July at the invitation of New Zealand Prime Minister Christopher Luxon. The visit to New Zealand was the first visit by the Indian Prime Minister in 40 years.

**<><> DIPENDRA/1045**

**SHUKLA MP-I 12.07.2026**

**PM - S JANAKI**

Prime Minister Narendra Modi has expressed grief over the demise of distinguished playback singer S. Janaki Amma. In a social media post, Mr Modi said that the passing of S Janaki Amma is an irreparable loss to the world of music and culture. Prime Minister said that her songs in various languages were popular across generations and they gave voice to every emotion with unparalleled grace as well as versatility. He said that S Janaki Amma melodies will continue to enchant listeners in the years to come. Mr Modi conveyed his condolences to her family, countless admirers and the entire music fraternity in this hour of grief.

**AKSHIT/0725**

**SANJIO DP-I 12-07-2026**

**MEA-YEMEN**

The Ministry of External Affairs (MEA) has withdrawn the 2017 notification that imposed certain conditions on Indian citizens travelling to Yemen. The notification was issued after the civil war and armed conflict in

Yemen severely deteriorated the security environment, leading India to regulate travel by its citizens to the country. However, in an advisory, the Ministry of External Affairs said that it continues to advise all Indian nationals to refrain from non-essential travel to Yemen. MEA said that if travel is unavoidable, it should be undertaken only after thorough assessment of the local security situation and travel to active conflict zones must be avoided. The Ministry advised Indian nationals residing in Yemen to be alert and to restrict their movements within Yemen. MEA also advised Indian nationals in Yemen and those who need to travel to Yemen to register with the Embassy of India in Riyadh to facilitate better communication and assistance in case of emergencies.

**<<<>>> AKSHIT/1038**

**SHUKLA::ANJALI MP-I**

**12.07.2026**

**JPC - ONOE**

The Joint Parliamentary Committee examining the proposed One Nation, One Election Bills has concluded its two-day consultations in Goa. During the visit, the committee held discussions with the state government, political parties, legislators, constitutional experts, public sector undertakings, civil society representatives and the media. More from our correspondent:

**[V/C - MAHESH]**

***The Joint Parliamentary Committee on the Constitution (One Hundred and Twenty-Ninth Amendment) Bill, 2024 and the Union Territories Laws (Amendment) Bill, 2024 has concluded its two-day consultations in Goa on the proposal for simultaneous elections. On the first day, the Committee met Chief Minister Dr. Pramod Sawant, representatives of recognised political parties, constitutional experts, the State Election Commission, and officials of Goa University.On the concluding day yesterday, the Committee interacted with Goa Legislative Assembly Speaker Dr. Ganesh Gaunker, Leader of Opposition Yuri Alemao and Members of the Legislative Assembly from different political parties.Earlier during the visit, Committee Chairman and Member of Parliament P. P. Chaudhary said simultaneous elections would strengthen governance, reduce expenditure and minimise disruptions caused by frequent polls. He clarified that One Nation, One Election does not mean voting across the country on a single day, but***

***conducting Lok Sabha and Assembly elections together in phases once every five years. He said the Committee will consider suggestions received from stakeholders across the country before submitting its report. The Committee will next visit Lucknow as part of its nationwide consultations. Mahesh Chopade***

**MAHESH CHOPADE/PANAJI/MAIL/0644**

**SANJIO DP-I 12-07-2026**

**EPFO - AMNESTY SCHEME**

The Employees' Provident Fund Organisation (EPFO), has introduced the Amnesty Scheme, 2026, providing a one-time opportunity for establishments operating exempted Provident Fund Trusts recognised to regularise their status. Labour and Employment Ministry said that the scheme will remain open for a period of six months. This Scheme applies to establishments that have been operating a Provident Fund Trust recognized under the Income Tax Act, 1961. The Ministry said, eligible establishments shall submit a formal application through email to the concerned Regional Office.

**DIPENDRA/1120**

**SANJIO DP-II 12.07.2026**

**DAY WIMBLEDON**

In Tennis, two Wimbledon titles will be decided today as the men's singles and women's doubles finals are played.

World No. 1 Jannik Sinner will face Germany's Alexander Zverev in the men's singles final at 8:30 p.m. IST. Sinner booked his place in the title clash with a straight-sets victory over Novak Djokovic, while Zverev entered his first Wimbledon final after defeating British wildcard Arthur Fery.

The women's doubles final will begin at 5:30 p.m. IST. The 10th-seeded pair of China's Guo Hanyu and France's Kristina Mladenovic will take on the second-seeded duo of Canada's Gabriela Dabrowski and Brazil's Luisa Stefani.

Yesterday, in Women's Singles Final, the 21-year-old Linda Noskova won her maiden Grand Slam title after defeating fellow Czech Karolina Muchova 6-2, 5-7, 6-3 at Centre Court, London.

Noskova became the third Czech woman in four years to win the

grass-court major, after Marketa Vondrousova in 2023 and Barbora Krejcikova in 2024.

**<<<>>> JPG/CB/NET/1051**

**SHUKLA MP-I 12.07.2026**

**IMD - WEATHER**

India Meteorological Department (IMD) has forecast heavy rainfall across Northern and Eastern parts of the country for the next four days. These places include Jammu and Kashmir and Ladakh, Himachal Pradesh, Uttarakhand, Punjab, Chandigarh, Haryana, Delhi, East Uttar Pradesh, Chhattisgarh, Jharkhand, Gangetic West Bengal, Arunachal Pradesh, Nagaland, Manipur, Mizoram and Tripura and Odisha.

IMD has issued an orange colour warning for heavy to very heavy rainfall over Assam, Meghalaya, Sub Himalayan West Bengal, Sikkim and Bihar for today. Weather agency has forecast thunderstorms accompanied with lightning and gusty winds over Andaman and Nicobar Islands, East and West Madhya Pradesh along with places receiving rainfall during the next two to three days. Met Department said that Coastal Andhra Pradesh may experience heat wave conditions today.

Talking to Akashvani News, IMD scientist Dr Naresh said that very heavy rainfall exceeding 12 centimeters is likely in parts of the Northeast over the next two days. Dr Naresh further noted that rainfall activity is expected to remain below normal across most parts of northwest, central and peninsular India during the next six to seven days due to the absence of any significant low-pressure system. He added that due to El Nino conditions, the country's overall monsoon rainfall has slipped to below normal.

**BYTE- DR NARESH (IN MAIL)**

**CB/ARZOO/SUPARNA/0710**

**AMIT SHAH - PLANTATION DRIVE**

Union Home Minister Amit Shah will inaugurate and lay the foundation stone of various people centric projects of Ahmedabad Municipal Corporation worth 405 crore in Ahmedabad today. During the programme, the Minister will also kickstart an ambitious mass afforestation campaign for his Gandhinagar Lok Sabha constituency. A report from our correspondent:

**[V/C - APARNA]**

***Union Home Minister of Home Affairs Amit Shah has undertaken an ambitious initiative to transform his Gandhinagar Lok Sabha constituency into one of the greenest constituencies in the country through a massive plantation drive. As part of the campaign to combat climate change, over 1.25 crore saplings are being planted across the constituency this year. Under this drive, the Forest Department will plant nearly 60 lakh native saplings across Ahmedabad and Gandhinagar districts using the 'Van Kavach' model-Gujarat's indigenous version of the Miyawaki technique designed for rapid ecological restoration. Tomorrow, Mr. Shah will inaugurate the 11th Interpol Digital Forensic Expert Group meeting and the first International Investigators Crime Competition at NFSU, Gandhinagar. He will also visit Dahegam to open a newly constructed APMC vegetable market and attend Amrit Mahotsav celebrations. Aparna Khunt/ Akashvani News/ Ahmedabad***